GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 202 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 13-01-2025 | పేజీలు : 3

## మంత్రి పొంగులేటికి తృటిలో తప్పిన ప్రమాదం





- పేలిన కారు టైర్లు

**టి మీడియా,జనవరి 12,తీర్మలాయపాలెం :** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తృటి లో గోర ప్రమాదం నుండి డ్రైవర్ అప్రమత్త తో తప్పించు కొన్నారు.ఆదివారం రాత్రి హొన్మ కొండ నుండి ఖమ్మం వస్తుండగ ఖమ్మం జిల్లా తీర్మలాయ పాలెం వద్ద రాత్రి 8.45గంటల సమయం లో కారు రెండు టైర్లు పేలి పోయాయి.ఈ ఘటనలో ఏవరికి ఏమి కాలేదు.డ్రైవర్ వెంటనే సమయ స్ఫూర్తి తో వ్యవహారించారు.వెంటనే మంత్రి యస్కార్ట్ వాహనం లో ఖమ్మం క్యాంపు కార్యాలయం కు చేరు కొన్నారు.

# ఎవరి సలహాలనైనా స్వీకరిస్తా




## మహా కుంభమేళాకు సర్వం సిద్ధం

- సకల వసతులు ఏర్పాటు

**టీ మీడియా ,జనవరి 12,ప్రయాగ్‌రాజ్:** భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వం కలగలిపి 12ఏళ్లకోసారి వచ్చే కుంభమేళా కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. 45 కోట్ల మంది యాత్రికులు తరలివచ్చే ఈ మహత్తర సందర్భాన్ని పురస్కరించుకుని భారత పర్యాటకశాఖ దేశీ, విదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కార్యక్రమాలను రూపొందించింది. ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఈసారి ప్రపంచ పర్యాటక వేదికగా మారుస్తామని కేంద్ర పర్యటక శాఖ స్పష్టం చేసింది.

**టూర్ ప్యాకేజీలు**

దేశీ, విదేశీ పర్యటకానికి ఊతమివ్వడమే లక్ష్యంగా అనుసంధానతను సులభతరం చేసినట్లు పర్యటక శాఖ తెలిపింది. దేశంలో అన్ని ప్రముఖ నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు విమాన కనెక్టివిటీని మెరుగుపరచేలా అలయన్స్ ఎయిర్‌తో పార్ట్‌నర్‌షిప్ డీల్ కుదుర్చుకున్నట్లు వివరించింది. యాత్రికుల ప్రయాణాన్ని సురక్షితం, సులభతరం, ఆహ్లాదకరంగా మార్చేలా అన్ని రకాల వసతుల వివరాలను అందించేలా %ఖూ% టూరిజం డిపార్ట్‌మెంట్, ఐ ఆర్ సీటీసీ, ఐటీడీసీ వంటి సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. క్యూరేటెడ్ టూర్ ప్యాకేజీలు, లగ్జరీ వసతి ఎంపికలను అవి అందిస్తున్నాయని టెంట్ సిటీ సహా విలాసవంతమైన శిబిరాలు, ఇతర లగ్జరీ ఎంపికలను అవి డిజిటల్ బ్రోచర్‌ల రూపంలో అందుబాటులో ఉంచుతాయని పేర్కొన్నారు.

**10 భాషల్లో టోల్‌ఫ్రీ నంబర్స్**

ప్రవాసులు, విదేశీ పండితులు, పరిశోధకులు, పర్యటకులు, ఫోటోగ్రాఫర్‌లు, జర్నలిస్టుల సౌకర్యం కోసం ప్రయాగ్‌రాజ్‌లో 5 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇన్‌క్రెడిబుల్ ఇండియా పెవిలియన్‌ను పర్యాటక శాఖ సిద్ధం చేసింది. ఇక్కడ దేశ సాంస్కృతిక వారసత్వం, కుంభమేళా విశిష్టతను వివరించేలా ప్రదర్శనలను నిర్వహించనున్నారు. విదేశీ అతిథుల కోసం 1.3.6.3 నంబర్‌తో టోల్ ఫ్రీ ఇన్ఫో లైన్‌ను పర్యటక శాఖ ఏర్పాటు చేసింది. ఇంగ్లిష్, హిందీ,

మిగతా 3లో..

- సీఎం రేవంత్ రెడ్డి
- ఆత్మకథ 'ఉనిక' పుస్తకం ఆవిష్కరణ



**టీ మీడియా ,జనవరి 12,హైదరాబాద్ బ్యూరో :** మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తనకు ఎలాంటి భేషజాలు లేవని, ఎవరి సలహాలనైనా స్వీకరిస్తానని సభలో ప్రసంగిస్తూ చెప్పారు. విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడారు.విపక్ష నేతలైనా అవసరం ఉన్నచోట వారి అనుభవాన్ని వినియోగించుకుంటాం. తెలంగాణ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి నిరంతరం కృషి చేస్తున్నాం. మెట్రో, రీజనల్ రింగ్‌రోడ్డు నిర్మాణాల విషయాలపై కేంద్రం సహకరించాలని ప్రధానమంత్రిమోదీనికోరాను.

కేంద్రం సహకరిస్తేనే రాష్ట్రాల అభివృద్ధిత్వరగా పరిపూర్ణమవుతుంది. హైదరాబాద్ మెట్రోకు అనుమతులు తెచ్చుకోవాల్సిన అవసరం చాలా ఉంది. ఒకప్పుడు రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో, నేడు 9వ స్థానానికి పడిపోవడం బాధాకరం. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కొన్ని రాష్ట్రాల్లో అన్ని పార్టీలు ఏకతాటిగా కలిసి పోరాడుతున్నాయి.

**మనం ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడాలి" -సీఎం రేవంత్ రెడ్డిరేవంత్**

**'హైడ్రా' ఆలోచన అభినందనీయం :** నాయకులు ఎవరు ఏ పార్టీలో ఉన్నా, జాతీయ భావన ఉంటుందని మాజీ గవర్నర్ సీహెచ్ విద్యా సాగర్ రావు అన్నారు. ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నా భారతీయతను వదులుకోకూడదని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బౌద్ధమతంలో చేరారని చెప్పారు. తన ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో విద్యాసాగర్‌రావు ప్రసంగించారు. శ్రీపాద రావు అప్పట్లో ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం ఎంతో కృషి చేశారని, అందుకే ఆ ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టాలని బీజేపీ తీర్మానం చేసిందని గుర్తు చేశారు. రథయాత్ర సమయంలో అశ్వమేధ యాగం చేస్తున్నారని ఆద్వాణీని సీనియర్ ఎన్టీఆర్ మెచ్చుకున్నారని చెప్పారు. ఎన్టీఆర్ తన సినిమాల్లో బీసీ వాదాన్ని చక్కగా తెరకెక్కించారన్నారు.

**యువత శక్తిని బయటకు తీయడం సవాలే**

ఇంకా మన దేశంలో ఐదో వంతు పేదరికం ఉందని, దానికి పరిష్కారం చూపాలన్నారు. దేశ యువతలోని శ్రమ శక్తిని బయటకు తీయడమే ఇప్పటి నాయకులకు అసలైన సవాల్‌గా మారిందని చెప్పారు. వారిని ప్రోత్సహించకపోతే గంజాయి, డ్రగ్స్ వంటి దురలవాట్లకు లోనవుతారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 'హైడ్రా' ఆలోచన మంచిదని కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో రూ.వేల కోట్ల విలువైన సంపద ఉందని, దాన్ని వెలికి తీసి వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. హైడ్రా తరహాలో గిరిజనుల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు.



## భూ వివాదాల పరిష్కారానికి కృషి


- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- సరిహద్దు వివాదాల పరిష్కారానికి చర్యలు
- రెవెన్యూ అధికారులతో సమీక్ష

**టి మీడియా,జనవరి12, ఖమ్మం :** రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో రెవెన్యూ , అటవీభూములలో ఉన్న సమస్యల పరిష్కారం, రెవెన్యూ ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్మెంట్ పట్టాలలో గత 40 సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో రైతులు సాగు చేస్తున్నారని, రైతులకు ఉన్న భూ సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కరించాలని అన్నారు. భూముల సర్వే కోసం అవసరమైతే అధునాతన సామాగ్రిని సైతం అందుబాటులోకి తెస్తామని మంత్రి అన్నారు. జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో ఒక గ్రామాన్ని ముందస్తుగా పైలెట్ క్రింద ఎంపిక చేసుకుని అక్కడ రెవెన్యూ, అటవీ సమస్యల భూ వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మంత్రి అన్నారు. అటవీ భూములకు సంబంధించి సరిహద్దు వద్ద అధునాతన పరికరాలతో సర్వే చేపట్టి పక్కాగా నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో 15 సర్వే నెంబర్ లలో 1500 ఎకరాలు రెవెన్యూ, అటవీ భూముల బౌండరీ సమస్య ఉందని, దీనిని సర్వే ద్వారా పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ముందుగా ఒకే దగ్గర ఉన్న సర్వే నెంబర్ లలో సర్వే చేయాలని అన్నారు. విదేశాలలో ఉన్న వ్యక్తులు కూడా తమకు భూమి ఉందని చెబుతున్నారని, అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి భూములు ఎవరి దగ్గర ఉన్నాయి వంటి వివరాలను పక్కాగా సేకరించాలని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూముల ఆక్రమణలపై నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలో మైనింగ్ క్వారి కోసం రెవెన్యూ భూములు ఎక్కడ కేటాయించారు, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం వంటి అంశాలపై నివేదిక పరిశీలించాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. అధికారికంగా ఇచ్చిన మైనింగ్

మిగతా 3లో..

## పీ-4 విధానంపై సలహాలు, సూచనలు ఇవ్వండి

- విధానపత్రంలో సీఎం చంద్రబాబు సందేశం
- ఉన్నత స్థానాలవారు పేదలకు అండగా నిలవాలి



**టీ మీడియా ,జనవరి 12, అమరావతి:** ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం తోడైతేనే పేదరిక నిర్మూలన సాధ్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమాజంలో అత్యున్నత శిఖరాలకు చేరిన 10 శాతం మంది ప్రజలు అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనిచ్చి పైకి తేవాలని పిలుపునిచ్చారు. పేదల జీవితాలు మార్చేందుకు ఉద్దేశించిన పీ-4 విధాన పత్రాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ఇందులో అందరూ పాలుపంచుకునేలా సంక్రాంతి రోజు సంకల్పం తీసుకోవాలని కోరారు.ఆర్థిక అసమానతలు తొలగిపోయి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడే అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ప్రతిపాదించిన పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్ ?షిప్-పీ-4 విధానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పీ-4 విధానపత్రాన్ని ఎక్స్‌లో విడుదల చేసిన ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రజలకు రెండు పేజీల బహిరంగ లేఖ రాశారు.ఆరోగ్య, ఆదాయ, ఆనంద ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకుందామని చంద్రబాబు పిలుపునిచ్చారు. 1995లో తెచ్చిన పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్-పీ-3 విధానంతో ఉపాధి కల్పన, సంపద సృష్టి జరిగిందని గుర్తుచేశారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు సైతం నాటి అవకాశాలతో దేశ, విదేశాల్లో మంచి స్థానాల్లో ఉన్నారని తెలిపారు. అత్యధిక తలసరి ఆదాయం సాధించి తెలుగు ప్రజల సత్తా చాటుతున్నారని, నాటి సంస్కరణ ఫలాలు అన్ని వర్గాలకు చేర్చాల్సిన బాధ్యత ఉందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఇప్పటికి లక్షల కుటుంబాలు పేదరికంలోనే ఉన్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. విద్య, వైద్యం, పౌష్టికాహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని పరిస్థితిలో ఉన్నారని విచారం వెలిబుచ్చారు. ఎవరు ఎక్కడ స్థిరపడినా వారి మాతృ భూమిలో ఒక వ్యక్తికో, ఓ కుటుంబానికో, సమూహానికో, గ్రామానికో, ప్రాంతానికో చేయూత అందించి వారి జీవన ప్రమాణాలు పెంచవచ్చునని తెలిపారు. సమాజంలో లభించిన అవకాశాలను అందిపుచ్చుకుని అగ్రస్థానాల్లో ఉన్నవారు సమాజానికి తమవంతు తిరిగి ఇచ్చే ఆలోచనలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.ఉన్నత స్థానాల్లోని వ్యక్తులు, ఎన్ఆర్ఐలు తమకు తెలిసిన పేదలకు అండగా ఉంటూ అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో పెనుమార్పులు తీసుకురావచ్చని చంద్రబాబు వివరించారు. గతంలో జన్మభూమి స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలు గ్రామాల్లో అద్భుత ఫలితాలను ఇచ్చాయని గుర్తుచేశారు. నేడూ అదే స్ఫూర్తితో అట్టడుగున ఉన్న పేదలను పైకి తెచ్చేందుకు ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు.సాయం చేస్తేనే విజయాలకు సార్థకత : ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం తోడైతేనే ప్రగతికి ప్రతిబంధకంగా ఉన్న పేదరికాన్ని రూపుమాపాలనే లక్ష్యం నెరవేరుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలతోపాటు పండగకు సొంతూళ్లకు వచ్చిన ప్రతి ఒక్కరూ దీనిపై ఆలోచించాలన్నారు. పొరుగువారికి సాయం చేయడం ద్వారానే ఆయా వ్యక్తుల విజయాలకు సార్థకత చేకూరుతుందని చెప్పారు. పీ-4 విధానంపై ప్రత్యేకంగా ఒక పోర్టల్ తీసుకొచ్చి 30 రోజుల పాటు సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చంద్రబాబు వెల్లడించారు.



## కలెక్టరేట్‌లో గొడవకు దిగిన ఎమ్మెల్యేలు

### ఒకరినొకరు తోసుకున్న కౌశిక్ రెడ్డి, సంజయ్

**టీ మీడియా ,జనవరి 12, కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలోని కలెక్టరేట్‌లో ఆదివారం (జనవరి 12న) నిర్వహించిన జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు సమక్షంలోనే ఎమ్మెల్యేల మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో ఒకరినొకరు తోసుకోవడం సంచలనం రేపింది. పోలీసులు జోక్యం చేసుకుని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని బయటకు తీసుకెళ్లడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది.

**మాట్లాడుతుండగా వచ్చిన సమస్య :**

జిల్లా సమీక్షా సమావేశంలో మాట్లాడేందుకు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ సిద్ధమవుతుండగా, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కలుగజేసుకుని మీరు ఏ పార్టీ అంటూ నిలదీశారు. ఎమ్మెల్యే సంజయ్‌కు మైక్ ఇవ్వొద్దని కౌశిక్‌రెడ్డి హల్‌చల్ చేశారు. తనకు మైక్ ఎందుకు ఇవ్వకూడదని సంజయ్ ప్రశ్నించగా, ఏ పార్టీనో ముందు చెప్పి

మిగతా 3లో..

## నిరుద్యోగులకు నెలకు రూ.8,500 ఆర్థిక సాయం

- కాంగ్రెస్ హామీల జల్లు
- ఏడాది పాటు అందించనున్నట్లు వెల్లడి




**టీ మీడియా ,జనవరి 12, ఢిల్లీ :** ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే విద్యావంతులైన నిరుద్యోగ యువతకు ఏడాది పాటు నెలకు రూ.8,500 ఇస్తామని ప్రకటించింది. యువ ఉడాన్ యోజన కింద నిరుద్యోగులకు ఈ ఆర్థిక సాయం చేయడమే కాకుండాగ, వారి నైపుణ్యాలకు అనుగుణంగా కంపెనీల్లో పనిచేసేలా చేస్తామని చెప్పింది. అయితే ఇది ఇంట్లో కూర్చినే వారికి కాదని, వారి నైపుణ్యాలు ప్రదర్శించినవారికి డబ్బులు ఇస్తామని తెలిపింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్ ఆదివారం ఈ పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం ద్వారా నిరుద్యోగులు వారి శిక్షణ పొందిన రంగంలో పనిలో చేరేలా ప్రయత్నిస్తామన్నారు. తద్వారా వారు వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకోగలరని సచిన్ పైలట్ అన్నారు.ఇప్పటికే పలు జానాకర్షణ పథకాలను కాంగ్రెస్? ప్రకటించింది. ప్యారీ దీదీ యోజన కింద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని జనవరి 8న హామీ ఇచ్చింది. 'జీవన్ రక్షా యోజన' కింద రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమాను అందిస్తామని హామీ ఇచ్చింది. ఇదిలా ఉండగా, 70 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న ఢిల్లీలో పోలింగ్ ఫిబ్రవరి 5న జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కింపు ఉంటుంది.

**పోటాపోటీగా ఉచితాలు**

అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న వేళ పార్టీలన్నీ ఇలా ఉచితాలను పోటాపోటీగా ప్రకటిస్తున్నాయి. ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన్ పేరుతో మహిళలకు రూ.2100 ఆర్థిక సహాయాన్ని అందించే కొత్త పథకాన్ని తీసుకొస్తామని మాజీ సీఎం, ఆప్? అధినేత అరవింద్ కేజ్రీవాల్? హామీ ఇచ్చారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో వృద్ధులకు ఉచిత వైద్యం కోసం 'సంజీవని యోజన' అమలు చేస్తామన్నారు. సెక్యూరిటీ గార్డులను నియమించుకునేందుకు నివాస సంక్షేమ సంఘాలకు ఆర్థిక సాయాన్ని అందజేస్తామని కేజ్రీవాల్ హామీలు గుప్పించారు.కాంగ్రెస్, ఆప్ దారిలోనే బీజేపీ కూడా పలు ఉచితాలు ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే ఇప్పుడున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా హామీ ఇచ్చారు. అంతేకాకుండా మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం, ఇళ్లకు 300 యూనిట్లు, ప్రార్థనా స్థలాలకు 500 యూనిట్ల వరకు ఉచిత కరెంట్? ఇవ్వాలన్న ప్రతిపాదనలు కాషాయ పార్టీ తమ మేనిఫెస్టోలో పొందుపరచనున్నట్లు సమాచారం.

## మా చికిత్స తీసుకుంటే జబ్బులు మాయం

- డబ్బులు కాజేస్తున్న నకిలీ డాక్టర్లు
- వృద్ధులే లక్ష్యంగా మోసాలు



**టీ మీడియా ,జనవరి 12,హైదరాబాద్ బ్యూరో:** కొన్ని అంతరాష్ట్ర ముఠాలు నగరంలో వృద్ధులే లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్నారు. ఈ ముఠా ప్రార్థన మందిరాలు, ఉద్యానాలకు వచ్చే వృద్ధులతో మాటలు కలిపి వ్యాధుల గురించి సమాచారం సేకరిస్తారు. తెలిసిన వైద్యులు ఉన్నారని వారి వద్ద చికిత్స తీసుకుంటే ఎంతటి జబ్బులైనా తగ్గిపోతాయని నమ్మిస్తారు. ఇలా నకిలీ డాక్టర్లు హైదరాబాద్?లో చాలా మందిని మోసం చేసి లక్షల్లో డబ్బులు కాజేశారు.ఆయుర్వేద మందులు ఇప్పిస్తానంటూ : తాజాగా బంజారాహిల్స్?లో ప్రోస్టేట్ సమస్యతో భాదపడుతున్న వృద్ధుడికి ఆయుర్వేద మందులు ఇప్పిస్తానంటూ 20లక్షలు కొట్టేశాడు. అబిడ్స్?లో తలనొప్పి భాదిత మహిళ వద్ద మాయగాడు రూ.40వేలు తీసుకొని విటమిన్ మాత్రలు ఇచ్చారు.కాలిలో చీము తీస్తానని మోసం : స్కందగిరి పరిధిలో వయోధికుడు కుంటుతూ నడవటం ఆ మోసగాడు గమనించాడు. అతడి వద్దకెళ్లి నడకలో మార్పునకు కారణాలు అడిగి తెలుసుకున్నాడు. కాలిపై ఉన్న పుండును బేగంబజార్?లోని వైద్యుడు తగ్గిస్తాడంటూ నమ్మేలా చేశాడు. ఇంటి అడ్రస్ తీసుకొని రెండు రోజుల తర్వాత వెళ్లి కాలిలో చీము తొలగించాడు. భవిష్యత్తులో ఈ సమస్య రాదని భరోసా ఇచ్చాడు. వైద్యానికి రూ.2లక్షలు ఖర్చవుతాయని తెలిపాడు.వైద్యం పేరిట మోసం : ఇదంతా నమ్మిన అతడు ఆరోగ్యం కన్నా డబ్బులు ముఖ్యంకావు అనుకొని రూ. 2 లక్షలు ఇచ్చాడు. మళ్లీ తెల్లవారుజామున బాధితుడి కాలి నుంచి చీము కారడంతో మోసపోయానని తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పద్మారావునగర్?లో విశ్రాంత ఉద్యోగి అనారోగ్యాన్ని నయం చేస్తానంటూ గుర్తు తెలియని వ్యక్తి వైద్యం పేరిట రూ.1.60 లక్షలు కాజేశాడు. బాధితుల ఫిర్యాదుతో చిలకలగూడ పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలి. హైదరాబాద్‌లో అంతరాష్ట్ర నేరగాళ్లు వృద్ధులే లక్ష్యంగా వైద్యం పేరిట మోసానికి పాల్పడుతున్నారు. వారితో జాగ్రత్తగా ఉండాలి. తెలియనివారు వైద్యం, మందులు ఇస్తామంటూ చెప్పే మాటలు నమ్మొద్దు. ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు దగ్గర్లోని ఆసుపత్రికి వైద్యం చేసుకోవాలి. అపరిచితుల మాటలు నమ్మి మాత్రలు, సిరఫ్‌లు తీసుకుంటే చేతులారా ఆరోగ్యాన్ని నాశనం చేసుకున్నట్లే. (-బి. అనుదీప్, ఇన్‌స్పెక్టర్, చిలకలగూడ)

## గూడ్స్ రైలు క్రింద పడి 12 గేదెలు మృతి

- రెండున్నర గంటలు నిలిచిన గూడ్స్



**టీ మీడియా,జనవరి12,సింగరేణి(కారేపల్లి):** గూడ్స్ రైలు క్రింద పడి 12 గేదెలు మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా కారేపల్లి సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. కారేపల్లి ఈద్గా సమీపంలో మేత మేస్తున్న గేదెలు నీటి కోసం సమీపంలో ఉన్న వాగువైపుకు రైల్వే ట్రాక్ దాటి వెళ్తున్నాయని అదే సమయంలో డోర్నకల్ నుండి కొత్తగూడెం వెళ్తున్న గూడ్స్ రైలు వాటిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 12 గేదెలు మృత్యువాత పడ్డాయి. గేదెలపై నుంచి గూడ్స్ రైలు దూసుకెళ్లటంతో రైలు క్రింద గేదెలు ఇరుక్కపోయాయి. ప్రమాద విషయాన్ని గూడ్స్ డ్రైవర్ కారేపల్లి స్టేషన్ మాస్టర్ తెల్పటంతో రైల్వే సిబ్బంది ప్రమాదస్థలానికి చేరుకోని గూడ్స్ క్రింద ఇరుక్కపోయిన గేదెలను తొలగించే పనిని చేపట్టారు. దీంతో రైలు రెండున్నర గంటలు ట్రాక్ పైనే నిలిచి,ఆట్రాక్ పై ఇతర రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి.

# యువతను చైతన్య పర్చిన స్వామి వివేకానంద

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, జనవరి 12, వనపర్తి బ్యూరో :**

భారత పాశ్చాత సంస్కృతిని యోగాను పరిచయం చేసింది మహాత్మా స్వామి వివేకానంద అని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. స్వామీ వివేకానంద 162వ జయంతి సందర్భంగా స్థానిక వివేకానంద చౌరస్తాలో స్వామి వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస బోధనలతో పరిపూర్ణ విశ్వాసంతో సమాజములో ఉన్న రుగ్మతలను మూఢ నమ్మకాలు దూరం చేసి యువతలో ఆత్మస్థయిర్యం కలిగించే ప్రసంగాలు చేసిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్,పి.రమేష్ గౌడ్,గంధం.పరంజ్యోతి, బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉంగ్లం. తిరుమల్, జాత్రు నాయక్, డాక్టర్.డ్యానియల్, స్టార్.రహీమ్, సూర్యవంశపు.గిరి, చిట్యాల.రాము, జోహెబ్ హుస్సేన్, హేమంత ముదిరాజ్, గాలిగల్ల క్రాంతి, మంద.రాము,పి. సురేష్, నాగరాజు, శివ, లక్ష్మణ్,అఖిలేందర్,ముని తదితరులు ఉన్నారు. అనంతరం వనపర్తి పట్టణంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. వనపర్తి పట్టణం 6 వ వార్డు పాన్ గల్ రోడ్డు దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన కవిత నాయక్ న్యూట్రిషన్ వరల్డ్ సెంటర్ ను



ప్రారంభించి యజమాని కవిత నాయక్ కు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . అదే విధంగా వనపర్తి పట్టణం 23 వ వార్డు శ్వేత నగర్ కి చెందిన ఎం డి రఫీక్ ఆటో డ్రైవర్ అనారోగ్యం వల్ల మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకొని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు. వనపర్తి పట్టణంలో మాజీ మంత్రి నివాసంలో టీటీయు తెలంగాణ టీచర్స్ యూనియన్ వనపర్తి జిల్లా శాఖ 2025 వారు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్ , వాకిటి శ్రీధర్ ,రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్ , గంధం.పరంజ్యోతి, కౌన్సిలర్స్ బండారు. కృష్ణ, నాగన్న యాదవ్, కంచె రవి, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఉంగ్లం. తిరుమల్, జాత్రునాయక్, గౌడనాయక్, శంకర్నాయక్, డాక్టర్. డ్యానియల్, స్టార్ రహీమ్, చిట్యాల. రాము, సర్యవంశం గిరి, జోహెబ్ హుస్సేన్, హేమంత్ ముదిరాజ్, గాలిగల్ల క్రాంతి ,మోహన్, మందరాము, పి.సురేష్, నాగరాజు, శివ, లక్ష్మణ్, అఖిలేందర్, ముని తదితరులు ఉన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , మాజీ ఎంపీ రావుల. చంద్రశేఖర్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### ముగ్గుల పోటీలు

వనపర్తి జిల్లా కేంద్రంలోని వల్లబ్ నగర్ శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో జరిగిన ముగ్గుల పోటీలలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు .దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు సంక్రాంతి సందర్భంగా స్థానిక కౌన్సిలర్ ఉంగ్లం అలేఖ్య తిరుమల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో 29 మంది మహిళలు పాల్గొని అంగరంగ వైభవంగా ముగ్గులు వేయడం జరిగింది.ముగ్గులను మహిళా ఉపాధ్యాయులు సుధారాణి, జనంపల్లి శ్రీదేవి , డాక్టర్ దివ్య తేజ న్యాయ నిర్ణయితలుగా విచ్చేసి ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలను నిర్ణయించడం జరిగింది. విజయ్ ప్రథమ విజేత అప్పూరు నిఖిత కు 5000రూ నగదు బహుమతి, ద్వితీయ విజేత మల్లేశ్వరి కి 3000రూ నగదు బహుమతి , తృతీయ విజేత కలకొండ మిత్ర కు ప్రత్యేక బహుమతి ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ముఖ్య అతిథులు సింగిరెడ్డి వాసంతి , ఆలయ ధర్మకర్త శ్రీ అయ్యలూరి రఘునాథ ఆచార్యుల చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జ్యోతి సంధ్య గోపాల కర్ణ , శ్రీ అంగడి నరేందర్ బిటిటీ, డీలర్ మధుసూదన్ రెడ్డి, శ్రీవారి భోజనశాల మాసన గంగాధర్ సహకరించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాజీ మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్ , జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, సీనియర్ నాయకులు నీల స్వామి, వేణు రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఎం మాధవరావుపల్లి సునీల్ వాల్మీకి, విద్యార్థి సంఘం నాయకులు హేమంత్ ముదిరాజ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కదం శేఖర్, దండు శీను, యాది ,వార్డు మహిళా అధ్యక్షురాలు దండు సుజాత, వెంకటేశ్వర స్వామి భక్త బృందం యువకులు వికాస తరంగిణి సభ్యులు అంగన్వాడీ కార్యకర్త పద్మ, దండు చిత్ర, దండు శ్రీనివాసులు, దండు యాది , జానకి రాముడు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థి బహుమతి వితరణ

**టీ మీడియా, జనవరి 12,చిన్నంబావి:**

చిన్నంబావి మండలం గడ్డ బస్వాపురం గ్రామానికి చెందిన చాపల శ్రీకాంత్ ఎంపీపీఎస్ గడ్డ బస్వాపురం పాఠశాల విద్యార్థుల పై చదువుల కొరకు పాఠశాల అవసరాల నిమిత్తం ప్రింటర్, ను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాల నుండి గురుకుల మోడల్ స్కూల్ కు, గురుకుల పాఠశాల కు విద్యార్థులు ఎంపిక అవుతున్నందున, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల సంఖ్యను పెంచినందుకు పాఠశాల ఉపాధ్యాయుని అభినందించారు.అనంతరం ప్రధానోపాధ్యాయుడు మాజీ సర్పంచ్ మండది సత్యం, శ్రీకాంత్, లను శాలువాతో సన్మానించారు.అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ కు ప్రింటర్ అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేష్, అరవింద్, వెంకటేష్, బాలు, పాఠశాల చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుడి ఆశయాలను సాధించుకోవాలి

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, జనవరి 12, వనపర్తి బ్యూరో :**



వివేకానందుడి ఆశయ సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని స్వామి వివేకనందుడు ఆశించిన ఆశయాలను యువత సాధించేందుకు పాటుపడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానందుడి 162 వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో గల ఆయన విగ్రహానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా యువజన దినోత్సవాన్ని జరుపుకుంటామని యువత సన్మార్గంలో ఉంటే దేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని సూచించిన వివేకానందుడి ఆశయ సాధన కోసం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని యువకులందరూ పాటుపడాలని ఆయన సూచించారు. ప్రపంచమే హర్షించదగ్గ మేధావి వివేకానందుడని ఆయన జయంతి మనందరికీ పండగ దినోత్సవమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా వనపర్తి మండలం చీమనగుంట పల్లిలో ఎమ్మెల్యే మెగా రెడ్డి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పామిరెడ్డి పల్లి లోను ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానందుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పిసిసి డెలిగేట్,టెలికం సభ్యులు శంకర్ ప్రసాద్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం చారి, కౌన్సిలర్లు చీర్ల సత్యం, వెంకటేష్, విభూది నారాయణ నక్క రాములు, బి కృష్ణ ఆయా మండలాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**టీ మీడియా, జనవరి 12 ,కొణిజర్ల:**



బిజెపి నూతన మండల అధ్యక్షులు కవిడ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో కొణిజర్ల మండల కేంద్రంలో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా కార్యదర్శి బండారు నరేష్ ,జిల్లా నాయకులు తుప్పతి మల్లిఖార్జున్. ఈ సంధర్భంగా నరేష్ మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి చెందాలంటే కేలవం యువత ద్వారా మాత్రమే సుసాధ్యం అవుతుంది గట్టిగా నమ్మిన వ్యక్తి స్వామి వివేకానంద అని, వారు చికాగో లో జరిగిన ప్రపంచ సమావేశాల్లో భారత దేశ ఖ్యాతిని పెంచిన వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు వారి అడుగు జాడల్లో యువత అంత కూడా నడిచి భారత దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ కుమార్, నాగరాజు, నాగార్జున, శివ, రాజేష్, నరేష్,యాస సత్యనారాయణ,యాస బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**టీ మీడియా జనవరి 12:ఎండపల్లి,**

మండలం రాజారాంపల్లి గ్రామంలో వివేకానంద స్వామి 162 వ జయంతి వేడుకలను వ్యాపార వెత్త కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలతో అలంకరించి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లొ భాగంగా పేదవారికి పండ్లు స్విట్లు పంపిణీ చేసారు .తదానంతరం సంఘ రమేష్ యాదవ్ మాట్లాడుతూ. యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని వారిని స్పూర్తిగా తీసుకొని తన ఆశయాలను నేరవెర్చాలని యువతకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పొడేటి సతీష్ గౌడ్ ,సోమిశెట్టి రమేష్,బొంబాయి శ్రీనివాస్,గాజుల లక్ష్మణ్, రేండ్ల కృష్ణ ,గోపాల్ యాదవ్,సామంతుల సాగర్,బండ రాజేశం భాస్కర్ రెడ్డి,గంగాచలం ,దేవి నరేష్, సంఘ సంజీవ్ ,సంఘ ప్రశాంత్, ఆదర్శనగర్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఐటిచీఫ్ కమిషనర్ చే సేవాలాల్ గద్దెలకు పూజ

**టీ మీడియా, జనవరి 12,అశ్వాపురం:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం,, ఈరోజు బంజారాల ఆధ్వర్యంలో అశ్వాపురం మండల కేంద్రలోని "డీసీసీ బ్యాంక్ వెనుక గల మినీ సేవా ఘడ్ లో ఈ సంవత్సరం ఫిబ్రవరి 15 తారీకున జరిగే 286వ జయంతి ఉత్సవాల వేడుకలలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవా లాల్ మహారాజ్ కి మరియు మేరమ్మ యాడి కి సింహాసన గద్దెల ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయి.. ఈ సమాచారాన్ని తెలుసుకున్న గిరిజన బంజారా బిడ్డ ఐటీ కమిషనర్ పాతులోతు.. పిరియ్యా నాయక్ గారు," మినీ సేవా ఘడ్ సందర్శించి మా బంజారా సోదరుల ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం విజయవంతం కాలనీ కోరుతూ స్వామివాకి , అమ్మవారికి పూజలు నిర్వహించినారు. వారికి హెవీ వాటర్ ప్లాంట్ బంజారా ఉద్యోగుల మరియు సేవాలాల్ సేన కమిటీ ఆధ్వర్యంలో సాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బానోత్. సదర్ లాల్, పాండ్యా. కేశవ రావు బానోత్.హన్మ నాయక్, అంగోత్.రత్న నాయక్, భూక్యా.రాంబాబు నాయక్,మీనా, సేవా లాల్ సేన మండల అధ్యక్షులు గుగులోత్ మోహన్ నాయక్, ఇస్లావత్.చందు నాయక్, భూక్యా. రమేష్ నాయక్ సేవా లాల్ సేన కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**టీ మీడియా, జనవరి 12, చిన్నంబావి:**



చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలో జెడ్ పి ఎచ్ ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థులు 2004-2005 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులఇరవైసంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం ఆదివారం, బేక్కెంగ్రామంజెడ్పిహెచ్ఎస్పాఠశాలలోహృదయపూర్వకంగా కలుసుకోవడం జరిగింది. ఇక్కడ విద్యానభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్న అందరు హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాల హెచ్ఎం ఆధ్వర్యంలో పూర్వపు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశాన్ని ప్రారంభించారు. విద్యార్థులుతమకు విద్యనుబోధించిన ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, అటెండర్, లను సన్మానించి మూమెంటోలు అందజేయడం జరిగింది. అదేవిధంగా ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలను పునరుద్ధరించడానికి పాత స్నేహితులతో మళ్లీ సంబంధం కలుపుకోవడానికి ఆసక్తిగా ఉందనీ అదేవిధంగా పూర్వ విద్యార్థుల ప్రతిభను, స్ఫూర్తిని ప్రదర్శించే సాదర స్వాగతం మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమైన సభ విద్యార్థులు, ఉపాధ్యాయుల,తో నిండిపోయింది. పూర్వ విద్యార్థులు తమ ప్రయాణాల, గురించి జీవితాల, ను రూపొందించడంలో పాఠశాల పోషించిన కీలక పాత్ర గురించి హృదయపూర్వక ప్రసంగాలను పంచుకున్నారు. పాత ఛాయాచిత్రాల అందరినీ స్మృతి పథంలోకి తీసుకువెళ్లింది, సంతోషం అభిమాన భావోద్వేగాలను రేకెత్తించింది. ఈ సమ్మేళనంలో ఆటలు, ఆడుతూ పాటలు, పాడుతూ సమూహ కార్యకలాపాలు, కొనసాగించారు. అనంతరం గొప్ప విందు కూడా జరిగింది, ఈ సమ్మేళనానికి హాజరైన వారందరు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. పునఃకలయిక బంధాలనుప టిష్టంచేసింది, భాగస్వామ్యచరిత్ర, విద్యయొక్కప్రాముఖ్యతను తెలియజేయడంజరిగింది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 2004-2005సంవత్సరం పూర్వపు విద్యార్థుల సమ్మేళనానికి కృషిచేసిన విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

- కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

**టీ మీడియా, జనవరి 12, వనపర్తి బ్యూరో :**



ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరుగు వెయ్యి గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం ఈ నెల వనపర్తి జిల్లాకు రథయాత్ర విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి మాదిగ బిడ్డ డప్పు తీసుకొని రావాలని ఎంఎస్పి అజ్జపాగ లక్ష్మణ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) వనపర్తి జిల్లా కన్వీనర్ పిలుపునిచ్చారు. శనివారం మదనాపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మదనాపురం మండల కన్వీనర్ అజ్జ పాగ మాసన్న మాదిగ మదనాపురం మండలం ఇంచార్జ్ ఎనుముల వెంకటేశ్వర్లు మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, గంధం గట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా సమన్వయకర్త ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎస్సీల వర్గీకరణ చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా మాదిగలను మోసం చేస్తున్నందుకు నిరసనగా మాదిగల ఆవేదన ఆగ్రహం అంటే ఏంటో చూపించడానికి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ వెయ్యి గొంతుల లక్ష డప్పుల మహా ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎస్సీల వర్గీకరణ ఆలోపు చేస్తే ప్రభుత్వానికి అనుకూలంగా మాదిగలు సంతోషంగా డప్పు కొడతారని వర్గీకరణ చేయకుండా ఇంకా మాదిగలను మోసం చేస్తే ప్రభుత్వానికి చావు డప్పు కొట్టి మాదిగల ఆగ్రహం చూపిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే సమాజంలోని కవులు, కళాకారులు, మేధావులు పార్టీలు కుల సంఘాలు ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ హైదరాబాదులో జరుగు వెయ్యి గొంతులు-లక్షల డప్పుల ప్రదర్శనకు సంఘీభావంగా తమ మద్దతు తెలిపారని మాదిగలకు అండగా ఉంటామని వర్గీకరణ చేయకుండా జాప్యం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేయడానికి మాదిగల పక్షాన నిలబడడానికి సమస్త సమాజం కంకణబద్ధమైందని గుర్తు చేశారు. వనపర్తి జిల్లా అన్ని మండలాల కేంద్రంలో జరుగు డప్పుల ప్రదర్శనకు విచ్చేస్తున్న సందర్భంలో ప్రతి ఒక్క గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ డప్పును చంకనేసుకుని మాదిగ కూడాలకి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అజ్జపాగ మాసన్న, ఎమ్మార్పీఎస్ మదనాపురం మండలం ఇంచార్జ్ అజ్జకొలు రాములు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దండు శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు వెంకటేష్ , ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్ వెంకటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**టీ మీడియా,జనవరి 12,గోదావరిఖని :**



పదవ తరగతి 2005-06 సంవత్సరానికి చెందిన తెలుగు మీడియం విశ్వశాంతి పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు గెట్ టు గెదర్,ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఎన్టీపీసీ సాయి లీలా రెసిడెన్సీ లో చేశారు. వీరికి బోధించిన ఉపాధ్యాయని, ఉపాధ్యాయులను, ఘనంగా సన్మానించారు. వారు చూపిన మార్గంలోనే సమాజంలో గౌరవంగా ఉంటూ ఉన్నతంగా ఉంటున్నామని తెలియచేశారు. పదవ తరగతి వరకు జరిగిన సంఘటనలను తీపి జ్ఞాపకాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో అప్పటి గురువులు కన్నూరి లక్ష్మణరావు,బి.రమేష్, మధు, ప్రభాకర్,అనిల్, శాహేదా,ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

- సిపిఐ(ఎం) డిమాండ్

**టీ మీడియా జనవరి 12 వైరా:**




వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో పేదలకు వర్తించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింపచేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ సిపిఐ (ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీలో దాదాపు నాలుగు వేల కుటుంబాలు పేదరికంలో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించే అవకాశం లేకుండా ఉందని దీనివల్ల తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందిని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వైరా మున్సిపాలిటీ మొత్తం కూడా వ్యవసాయ ఆధారిత ప్రాంతం గ్రామీణ ప్రాంతాలతో కూడుకొని ఉందని గ్రామీణ మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే పేదలకు ఉపాధి హామీ కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పేదలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చి అమలకు వచ్చేసరికి మున్సిపాలిటీ పరిధిలో పేదలకు వర్తించకుండా నిర్ణయం చేయటం సరైనది కాదని ఆదివారం వైరా సిపిఎం కార్యాలయం బోడేపుడి వెంకటేశ్వరరావు భవన్ లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సాధించడం కోసం పేదలంతా కలిసికట్టుగా పోరాటాలకు సిద్ధం కావాలని వారు కోరారు.

## రైతు సంఘంలో సభ్యులుగా చేరండి

- బొంతు సమత
- భోగి మంటల్లో నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం

**టీ మీడియా,జనవరి12,వైరా:**



నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం సంయుక్త కిసాన్ మోర్చ పిలుపు మేరకు సంక్రాంతి భోగి మంటల్లో దగ్ధం చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొంతు సమత అన్నారు. ఆదివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా సుందరయ్య నగర్ లో ఇంటింటికి రైతు సంఘం సభ్యులను చేర్పించే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సమత మాట్లాడుతూ రైతులు అందురు రైతు సంఘం లో చేరి సమస్యలు పరిష్కారం కోసం సంఘటిత పోరాటం చేయాలని కోరారు, కేంద్ర ప్రభుత్వం ప్రవైట్ వ్యవసాయ మార్కెట్లు తీసుకు వచ్చే ప్రయత్నం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ రుణమాఫీ పూర్తి చేయాలి అని, ధాన్యం బోనస్ రైతుల బ్యాంకు ఎకౌంటు లో జమచేయాలని డిమాండ్ చేశారు.

## ఆంజనేయ స్వామి దర్శనం చేసుకున్న చంద్రశేఖరరెడ్డి

**టీ మీడియా, జనవరి ,12, వనపర్తి బ్యూరో :**



నూతన సంవత్సరం సందర్భంగా తన ఇష్ట దైవం అయిన బీచుపల్లి ఆంజనేయ స్వామిని మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. రావులను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. రావుల వెంట నందిమల్ల.అశోక్, రాజశేఖర్,సితార వెంకటేశ్వర్లు, ఎల్లా రెడ్డి,కిషోర్ కుమార్ రెడ్డి,తిరుమలేశ్,అమరేందర్,సందీప్ రెడ్డి, యాదయ్య సాగర్, బాలయ్య తదితరులు ఉన్నారు.

**యూత్ క్రికెట్ పోటీ ప్రారంభం**

సంక్రాంతి పండుగ సందర్భంగా కిష్టగిరి గ్రామములో సంత్ సేవాలాల్ క్రికెట్ పోటీలను రావుల. చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించి బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఓటమి గెలుపులు సమానంగా స్వీకరించి గెలుపు కొరకు కృషి చేయాలని అన్నారు. క్రీడల వల్ల ఐక్యత, మానసిక ప్రశాంతత, ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహ బహుమతులు ప్రకటించి ఉత్సాహ పరిచారు. అనంతరం నూతనంగా ఉద్యోగాలు పొందిన శంకర్ నాయక్,మోహన్ నాయక్ లను సన్మానించారు. రావుల చంద్రశేఖరరెడ్డి వెంట నందిమల్ల. అశోక్,ధర్మా నాయక్, కృష్ణా నాయక్ తదితరులు ఉన్నారు.

## సింగరేణి స్థలాల్లో ఇల్లున్న వారికి పట్టాలు

- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**టీ మీడియా,జనవరి 12,గోదావరిఖని :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికల ప్రకారంగా ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డ్స్,ఇందిరమ్మ ఇడ్లు మొదలగు పథకాల అమలు ప్రణాళిక సమీక్ష - సమావేశంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రామగుండం నియోజకవర్గం శాసన సభ్యులు ఎంఎస్.రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు మంజూరు మొదలు ప్రజా ఆకర్షణీయమైన పథకాలు పెద్దపల్లి జిల్లా పరిధిలో పెద్దపల్లి,మంథని, రామగుండం నియోజకవర్గాలలో ఎలాంటి లోటుపాట్లు కు తావులేకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఫలాలు పొందే విధంగా ఐటీ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనలతో పెద్దపల్లి జిల్లాలో ఈ సంక్షేమ పథకాలు అమలు చేపట్టబోతున్నాం అని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ వడ్లూరు లక్ష్మణ్,ప్రభుత్వ సలహాదారులు హరికల వేణుగోపాలరావు,ఉమ్మడి అధికారులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలే బంగారు భవిష్యత్తుకు మార్గాలు

**టీ మీడియా, జనవరి 12, వనపర్తి బ్యూరో :**



గ్రామీణ స్థాయిలో ఆడే క్రీడలే బంగారు భవిష్యత్తుకు మార్గాలు అవుతాయని విద్యార్థులు చదువుతూ పాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించిందని గతంలో ఎన్నడూ లేని విధంగా యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలను చేపడుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా, వైద్యం, వ్యవసాయం, నీటిపారుదల లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి త్వరితగతిన నిరుపేదలకు ప్రభుత్వ ఫలాలను అందించేందుకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాలలోని పెద్దలు సహకరించి ఏకగ్రీవ గ్రామాలను ఎన్నుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ మన్యపు రెడ్డి, రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసిలు సోలిపురం రవీందర్ రెడ్డి, రమేష్ గౌడ్, వెంకటస్వామి, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, జయంతి అందరూ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల యుగంధర్‌ని కల్సిన కొప్పుల

- బోగి, సంక్రాంత్రి శుభాకాం క్షలు

**టి మీడియా,జనవరి 12,ఖమ్మం :**



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు తుమ్మల యుగేందర్ ని ఖమ్మం క్యాంప్ ఆఫీస్ నందు మర్యాదక పూర్వకంగా కొప్పుల రామారావు, ఉండేటి వెంకన్న, కొట్టె సుధాకర్ కలసి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగ యుగంధర్రామారావు,వెంకన్నలకు శుభాకాంక్ష లు తెలిపారు. జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# సిఐటియులో చేరిన పెయింటింగ్ వర్కర్స్



టీ మీడియా,జనవరి 12,సింగరేణి(కారేపల్లి):
కార్మికుల పరిష్కార వేదిక సిఐటియు అని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముదాం శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కారేపల్లి బాగం రామ నర్సయ్య భవన్ లో కేలోత్ రవి అధ్యక్షతన జరిగిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటింగ్ వర్కర్స్ సిఐటియులో చేరారు. వారికి సంఘం సభ్యత్వాలు ఇచ్చి సిఐటియు కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముదాం శ్రీనివాసరావు మాట్లాడుతూ 20 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి, కార్మికులకు బీమా సౌకర్యంను సాధించుకోగలి గామన్నారు. సిఐటియు మార్గదర్శకంలో కార్మికులు తమ హక్కుల కోసం చేసే పోరాటాలతో పాటు పని ప్రదేశంలో జరిగే సమస్యల పరిష్కారంకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. భవన నిర్మాణ రంగంలో 56 విభాగాలకు చెందిన కార్మికులు ఉన్నారని వారందరినీ ఐక్యం చేసి ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను లబ్ధి చేకూరాలని సిఐటియు ఆకాంక్ష అని అన్నారు. కేంద్రంలోని బిజెపి కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందని కార్మికుల హక్కుల కాలరాయటానికి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందన్నారు. సిఐటియులో





చేరిన ప్రతి కార్మికుని కి అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దోనోజు లక్ష్మణాచారి, మేడికొండ నాగేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు కే లోతు రవి, శనగ రాంబాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర, నాయకులు ముక్కా సీతారాములు, ఎస్.శివ తదితరులు పాల్గొన్నారు.

**పెయింటర్ మండల కమిటీ ఎన్నిక**

పెయింటర్స్ యూనియన్(సీఐటీయు) మండల అధ్యక్షులుగా ఎస్. శివ, కార్యదర్శిగా ఎస్. కే. పాషా, ఉపాధ్యక్షులుగా బీ.సుమన్, సహాయ కార్యదర్శిగా సుదర్శన్, కోశాధికారిగా ఈ.ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులుగా పీ.అనంత రాములు, వై.వీరేందర్, దేగల రాంబాబు, వడ్లకొండ సాంబశివరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఘనంగా వివేకానందుడి జయంతి



టీ మీడియా, జనవరి 12,అమరచింత :
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్-అమరచింత శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని ఎబివిపి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి కార్యకర్తలు విద్యార్థులు యువకులతో కలిసి అమరచింత పుర వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం స్థానిక ఛత్రపతి శివాజీ చౌరస్తా నందు స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అదేవిధంగా జాతీయ యువజన దినోత్సవం పుర ష్కరించుకుంటూ స్కూల్ గ్రౌండ్ నందు వివిధ పాఠశాల విజేత విద్యార్థులకు కబడ్డీ , ఖో ఖో క్రీడలు నిర్వహించారు.ఈకార్యక్రమం లో భాగా స్వాములు అయిన మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ శ్రీమతి మంగమ్మ నాగభూషణం గౌడ్ మరియు అమరచింత మండల %బూ×% సురేష్ , భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు శ్రీమతి మంగ లావణ్య ఆంజనేయులు , బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి , బీజేపీ సీనియర్ నేత మహంకాళి శ్రీనివాసులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ స్వామివివేకానందుడి అడుగుజాడలలో యువత నడుచుకోవాలని,వివేకానందుని స్ఫూర్తిగా తీసుకోవాలని , ప్రతి మనిషి జీవితంలో విజయం సాధించేవరకు విశ్రమించకుండా పోరాడాలని , యువత దేశ హితం కోసం చేసే కార్య సిద్ధి లో ముందుండాలని, దేశం కోసం పాటుపడాలని, ఈ దేశం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణ త్యాగాలు చేశారు. మనం ఈ దేశాన్ని బహిర్గత , అంతర్గత శత్రువుల భారీ నుండి , మతోన్మాద ఉగ్రవాద దాడుల నుండి ఈ దేశాన్ని కాపాడుకోవాలి అని పిలుపు నిచ్చారు. అదేవిధంగా ఎబివిపి పట్టణ అధ్యక్షులు మహంకాళి రాజేష్ మాట్లాడుతూ యువత ఇక నైన మేలుకో యువత దేశం కోసం , ధర్మం కోసం చేసే పోరాటం లో ప్రతి ఒక్కరూ ప్రాణాలను సైతం లెక్క చేయని పోరాటాన్ని యువత మీ శరీరం లో అనువు అనువు నింపుకోవాలని కోరుతూ, మిత్రులారా! అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎల్లప్పుడూ విద్యారంగ సమస్యలతో పాటు , దేశ హితం కోసం, జాతి పునర్నిర్మాణం కోసం పని చేసే , జాతి కోసం పని చేసిన మహనీయులను స్మరించుకునే జాతీయత భావాలతో కూడిన గొప్ప సంస్థ అని , అందుకే ఆ నాటి వివేకానందుడి మాట నేటి ఎబివిపి బాట అదే యువత, జాతీయ వాదుల బాట కావాలని కోరుతూ మరొక్క సారి జాతీయ పునర్నిర్మాణం అంతిమ లక్ష్యం గా ఎబివిపి పనిచేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి నాయకులు అఖిల్, సాయి, తిరుమలేష్, ఉదయ్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద స్వామి జికి నివాళులు



టీ మీడియా ,జనవరి 12 ,భూత్పూర్ :
భూత్పూర్ మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వేంకటేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆల వేంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూజాతీయ యువజన దినోత్సవశుభాకాంక్షలుహిందూమత ఔన్నత్యాన్ని, భారత దేశ సాంస్కృతిక-చారిత్రక వారసత్వం, వైభవాన్ని ప్రపంచ సర్వమత మహాసభలో చాటి చెప్పారు స్వామి వివేకానంద.. తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారు- దేశ యువతలో ఆత్మ విశ్వాసాన్ని నింపడంతో పాటు వారికికర్తవ్యాన్నిబోధించారుస్వామీజీ.స్వామి వివేకానంద స్ఫూర్తి తో యువత ముందుకు సాగాలి.స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలి.

## ప్రజాపోరాటాలకు ఊతం ఇవ్వండి - సీపీఐ(ఎం)

టీ మీడియా,జనవరి12,సింగరేణి(కారేపల్లి):



ప్రజా పోరాటాలకు ప్రజలే ఊతం ఇవ్వాలనిమాజీ ఎంపీటీసీ వడ్డే అజయ్‌బాబు, సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య లు అన్నారు. ఆదివారం కారేపల్లి మండలం విశ్వనాథపల్లిలో ఇంటింటి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ పోరాటాలకు మద్దతు ఇస్తూ ఆర్థికంగా చేయూత ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలపై నిరంతరం సీపీఐ(ఎం) పోరాటాలు చేస్తుందని వారు తెలిపారు. సీపీఐ(ఎం) చేస్తున్న ప్రజాపోరాటాలపై ప్రభుత్వాలు స్పందిస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పట్టించుకోకుంటే ఉద్యమాలతో తగిన రీతిలో బుద్ధి చెప్పటం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీపీఐ(ఎం) నాయకులు వల్లభినేని మురళి, కేలోత్ నరేష్, వాంకుడోత్ భద్రు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణ అభిమానుల హంగామా..



టీ మీడియా,జనవరి 12,గోదావరిఖని :
నటసింహ నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజు సినిమా విడుదల సందర్భంగా గోదావరిఖని లోని రాజేష్ టాకీస్ లో ఆదివారం ఉదయం షో టైమ్ లో నందమూరి బాలకృష్ణ అభిమానులు అంబరాన్ని అంటేలా సంబరాలు చేశారు.ముందుగా బాలకృష్ణ ఫ్లెక్సీకి పాలాభిషేకంచేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు,టపాసులు పేల్చుకుంటు,జై బాలయ్య నినాదాలతో థియేటర్ పరిసరాలు మారుమోగేలా చేసారు.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.డాకు మహారాజు సినిమా విజయవంతం కావాలి అని యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు జనగామ తిరుపతి ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో జనగామ తిరుపతి,బాలకృష్ణ అభిమానులు మర్రి ప్రకాష్ రెడ్డి,మిల్కూరి శ్రీనివాస్,అంజని తిరుపతి, రామ్ శంకర్,విజ్జగిరి శ్రీనివాస్,అబ్బాస్,రాజు, బొంతల కుమార్,బొంతల శంకర్,నాగరాజు,ఎన్టీఆర్ అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## రచయిత రాఘవాచారికి సన్మానం



టీ మీడియా, జనవరి 12, వనపర్తి బ్యూరో :
ప్రముఖ సాహితీవేత్త రచయిత విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పోతేదార్ రాఘవాచారిని ఆదివారం శ్రీరంగాపురం ఆయన స్వగృహంలో వనపర్తి జిల్లా సాహితీ కళా వేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. గత మూడు దశాబ్దాలుగా ఆయన చేస్తున్న సాహిత్య సేవను శంకర్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవులు జనజ్వాల,బైరోజు చంద్ర శేఖర్ పాల్గొన్నారు.


## విజేతలకు బహుమతులు ప్రధానం





టీ మీడియా, జనవరి 12, వనపర్తి బ్యూరో :
వనపర్తి పట్టణం 27వ వార్డు రామాలయం ఎదుట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిడి రవి యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించటం జరిగింది. భారీ సంఖ్యలో మహిళలు, యువతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. పోటీలో పాల్గొన ప్రతి ఒకరికి ప్రోత్సాహత బహుమతులు ఇవ్వడం జరిగింది. ఇట్టి ప్రోగ్రామ్ లో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మల్ల రాములు , కౌన్సిలర్ రవి యాదవ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేష్ ,రఘు , అరుణ్ ,వినోద్, భాను, రమేష్ ,వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు దివాకర్ యాదవ్ ,రోహిత్, నర్సింహ, నవీన్ తదితరులు పాల్గొని బహుమతులు ఇవ్వటం జరిగింది.

## ఘనంగా యువజన దినోత్సవం



టీ మీడియా ,జనవరి 12, ఆత్మకూరు :
ఆత్మకూరు స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో భారత జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలతో అలంకరించి పూజ కార్యక్రమం నిర్వహించి అలాగే ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ రాకేష్ గారు హాస్పిటల్సిబ్బంది మరియు స్వామి వివేకానంద సేవా సంస్థ సభ్యులు బాలు, టోపీ శీను సాయి తేజ, రాజేష్, భరత్ తరుణ్ పాల్గొనడం జరిగింది.

## చిత్తారు సింహాద్రి కు మాజీ ఎంపీ నామ పరామర్శ



టీ మీడియా ,జనవరి 12, ఖమ్మం:
అఖిల భారత యువ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, టిపిసి కమిటీ మాజీ సభ్యులు చిత్తారు సింహాద్రి తండ్రి హుస్సేన్ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ మధురానగర్‌లోని సింహాద్రి నివాసానికి వెళ్లి హుస్సేన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకుని, సింహాద్రి తో పాటుగా వారి తమ్ముడు విశ్వనాథంను మరియు కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమం లో నామ వెంట గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్, మొర్రిమేకల కోటయ్య, చేతుల నాగేశ్వరరావు, వాకదని కోటేశ్వరావు, పొదిల భూపతి, లింగరాజు, బంధం నాగేశ్వరరావు, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, నవీన్ తదితరులు ఉన్నారు.


## మహా కుంభమేళాకు సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి...)

ఇతర భారతీయ భాషలతో పాటు 10 ప్రముఖ విదేశీ భాషలలో ఇది సేవలందించనుంది. కుంభమేళా వైభవం, ఆధ్యాత్మిక సారాంశాలని ప్రతిబింబించేందుకు, అలాగే పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్రం సామాజిక మాధ్యమాల్లో ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఇందులో యాత్రికులను భాగస్వామ్యం చేస్తామన్న పర్యటక శాఖ- చమహాకుంభ్2025, చస్పిరిచ్యువల్ ప్రయాగ్‌రాజ్ వంటి ట్యాగ్‌లతో తమ అనుభవాలను పోస్టు చేయాలని సూచించింది. పెద్ద ఎత్తున ఫోటోషుట్, వీడియోగ్రఫీ ప్రాజెక్టును చేపట్టి జాతీయ, అంతర్జాతీయ మీడియా వేదికల్లో సాంస్కృతిక గమ్యస్థానంగా ప్రయాగ్‌రాజ్ పర్యాటక సామర్థ్యాన్ని హైలైట్ చేసేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# జర్నలిస్ట్‌ల సంక్షేమమే ఐజేయు ముఖ్య లక్ష్యం

- జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి డి.మాధవరావు



టీ మీడియా, జనవరి 12, వనపర్తి బ్యూరో :
జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం నిరంతరం పోరాడే ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూ జె ఐజేయూ అని జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి డి మాధవరావు అన్నారు.ఐజేయు రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్ పిలుపు మేరకు ఆదివారం నాడు మండల కేంద్రం లోని ఎంఈఓ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు, కార్యక్రమానికి జిల్లామాజీ ప్రధాన కార్యదర్శి డి. మాధవరావు మండల ఇంచార్జ్ లు కె. రాజేందర్, వెంకట్ గౌడ్, విజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే వనపర్తి జిల్లాలో అత్యంత పటిష్టమైన,బలమైన సభ్యుల గల యూనియన్ ఐజేయు ఉందన్నారు.జర్నలిస్ట్ ల కోసం నిరంతరం కృషి చేసే నాయకత్వం వనపర్తి జిల్లా ఉన్నదన్నారు.గత10 సంవత్సరాలుగా జిల్లాలో ఎన్నో కార్యక్రమాలకు వనపర్తి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. యూనియన్ కోసం ఎవరైతే కష్టపడి పనిచేస్తారో, వారికి యూనియన్ లో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఖిల్లా ఘనపురం మండలం లో ఒకేమాట ఒకే యూనియన్ అన్న పట్టుదలతో మార్గదర్శకంగా నిలిచారన్నారు. మండలంలోని జర్నలిస్టులంతా ఐక్యతతో యూనియన్ సభ్యత్వాన్ని జిల్లా నాయకుల చేతుల మీదా స్వీకరించారు. అనంతరం మండల కమిటీ ఎన్నికను జిల్లా నాయకుల పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖిల్లా ఘణపురం మండల అధ్యక్షులుగా ఏ. కృష్ణయ్య (సాక్షి), ఉపాధ్యక్షులుగా టీ యాదయ్య (ఈనాడు), ప్రధాన కార్యదర్శిగా ఏ సత్యనారాయణ (వెలుగు),కార్యదర్శిగా డి విజయ్(జనంసాక్షి), కోశాధికారిగా కే శాంత కుమార్(ఆంధ్రజ్యోతి) గౌరవ సలహాదారులు కే సాయిలు(వార్త), కే బాలరాజు(నమస్తే తెలంగాణ) ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నూతన కమిటీ సభ్యులను శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రిపోర్టర్ లు పాల్గొన్నారు.

## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

- మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



టీ మీడియా ,జనవరి 12, ఖమ్మం:
తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతీ ఇంటిలో పండుగ సంబరాలు నింపే సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలందరికీ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, ప్రతి ఇంటా పచ్చని తోరణాలు, రంగవల్లులు అలంకరించుకుని ప్రజలంతా సంతోషాలు పంచుకోవాలని ఆకాంక్షించారు. పాడిపంటలతో రైతులు ఉల్లాసంగా ఉండాలని, కార్మికులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకుని భోగభాగ్యాలు సంపాదించాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ పూజలతో, కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుని ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ నామ తన సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.


## బీట్ కాయిన్స్ కొట్టేసిన సైబర్ నేరగాడు



టీ మీడియా, జనవరి 12, కొత్తకోట :
వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో స్టార్ చికెన్ సెంటర్ నడుపుతున్న యాదయ్య అనే వ్యక్తి.ఎనిమిదేళ్లుగా దాచిపెట్టుకుంటున్న రూ.70 లక్షలు విలువ చేసే బీట్ కాయిన్స్ను నిమిషాల వ్యవధిలో సైబర్ నేరగాడు కొట్టేసిన సంఘటన శనివారం వెలుగు చూసింది. బాధితుడు యాదయ్య కథనం ప్రకారం.. రెండు రోజుల క్రితం టెలిగ్రామ్లో ఓ వ్యక్తి సంక్షిప్త సమాచారాన్ని పంపించగా యాదయ్య అతనితో మాట్లాడాడు. అలా మాట్లాడుతూ.. ఇతని బీట్ కాయిన్స్కు సంబంధించిన రహస్య వివరాలు, కోడ్ల అతనితో పంచుకున్నాడు. నిమిషాల వ్యవధిలో అతని వద్ద ఉన్న రూ.70 లక్షల క్రిప్టో కాయిన్స్ను సైబర్ నేరగాడు కాజేశాడు. ఇటీవల అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలవడంతో బీట్ కాయిన్స్ విలువ వందల రెట్లు పెరగడంతో సైబర్ నేరగాళ్లు వాటిని కాజేశారని ఆయన తెలిపారు. అప్రమత్తమైన ఆయన వెంటనే హైదరాబాద్లోని సైబర్ క్రైమ్ బ్రాంచ్లో ఫిర్యాదు చేశాడు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి తరహా సైబర్ నేరం జరగడం ఇదే మొదటి సారి ఉంటుందని అధికారులు తెలిపారని ఆయన చెప్పారు. అక్కడి నుంచి వనపర్తి సైబర్ క్రైమ్ డీఎస్పీ కలిసి ఆయన సూచన మేరకు కొత్తకోట పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాంబాబు, ఎస్సై ఆనంద్ తెలిపారు.


## యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద

- బీజేపీ పార్టీ అధ్యక్షులు జర్పల రామారావు



టీ మీడియా,జనవరి 12, కామేపల్లి :
స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని కామేపల్లి మండల బిజెపి అధ్యక్షులు జర్పల రామారావు,గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా శ్రీను నాయక్,కామేపల్లి మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్యపిలుపునిచ్చారు.ఆదివారం రామకృష్ణాపురం బస్టాండ్ సెంటర్ లో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద అని, ఆయనను ఆదర్శం తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాలయం హెచ్ఎం అమరనేని దయానంద్,జిల్లా బిజెపి నేతలు భాగం రంగారావు, పోలూరి రామచంద్రయ్య,జాలేశ్రీను యాదవ్,రాయల రమణ, వెంకటనారాయణ,కొమ్మినేని భద్రయ్య,దీవేల రామనరసయ్య, ఆటో యూనియన్ జిల్లా నేత చిప్పలపల్లి పుల్లయ్య,భాగం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఫుట్బాల్ టోర్నమెంట్





టీ మీడియా,జనవరి12,చింతూరు:
మన్యం కప్-2025: మన్యంలో ఫుట్బాల్ క్రీడాభివృద్ధి ధ్యేయంగా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మన్యం కప్ రెండవ సీజన్ నిర్వహించడం జరుగుతుంది. ఈ టోర్నమెంట్ కి మొదటి బహుమతి 50000/-రూ %జీఖజ%.ట్రస్ట్ చైర్మన్ శ్రీ జమాల్ ఖాన్ రెండవ బహుమతి 30000/-రూ శ్రీ వాళ్ళ.రంగారెడ్డి మూడవ బహుమతి 15000/-రూ శ్రీ ఉండవల్లి గాంధీబాబు వసతి సదుపాయం శ్రీ సోడే అశోక్ కుమార్ గ భోజన సదుపాయాలు శ్రీ చిచ్చుడి మురళి జడ్పీటీసీ చింతూరు పూణేం కిరణ్ కుమార్ సహకారాలతో నిర్వహించడం జరుగుతుంది. ఈ టోర్నమెంట్ ని %జీఖజ%.ట్రస్ట్ సెక్రటరీ శ్రీ ఇమ్రాన్ ఖాన్ ప్రారంభించారు మరియు బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రీ పాయం వెంకయ్య శ్రీ దాసరి చిట్టిబాబు శ్రీ పల్లపు. వెంకట్ సిపిఎం మండల కార్యదర్శి మరియు శ్రీ సీసం సురేష్, యర్రంశెట్టి శ్రీనివాస్ మరియు అసోసియేషన్ ప్రెసిడెంట్ పూణేం కిరణ్ కుమార్, సున్నం వెంకటేశ్వరరావు, తిమ్మా సాయివేంకటరమణ, వేక.రాజ్ కుమార్, ఎడమ అర్జున్, పాయం రామారావు, సరియం చైతన్య, శ్యామల మురళి మరియు అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ టోర్నమెంట్ మూడు రోజులు నిర్వహించడం జరుగుతుంది.తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఛత్తీస్గఢ్ ఒడిస్సా నుండి టీములు పాల్గొంటున్నారు.

## వివేకానంద స్వామి జయంతి వేడుకలు



టీ మీడియా ,జనవరి 12,ఎండపల్లి :
మండల కేంద్రంలో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ సభ్యులు వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్ లు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ. వివేకానందుడు మహోన్నతమైన ఆధ్యాత్మిక నాయకుడు, తత్వవేత్త అని స్వామి వివేకానంద 1863 జనవరి 12, కలకత్తా లో నరేంద్ర నాథ్ దత్తగా జన్మించిన స్వామి అని,వివేకానంద హిందుత్వం యొక్క పునరుజ్జీవనం అని పాశ్చాత్య దేశాలలో వేదాంత తత్వశాస్త్రం యొక్క వ్యాప్తిలో కీలక పాత్ర పోషించారు అని.కుల మత జాతి వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి ఆదర్శం అని అందరినీ సమానంగా చూసేవారు అని ఆయనజీవించి కేవలం 39 సంవత్సరాలు అయిన 1000, సంవత్సరాలకు చెరిగిపోని చిరకాల ముద్ర వేశాడు అని.మానవ సేవ యే మాధవ సేవ గా భావించి సేవ కార్యక్రమాలు నిర్వహించారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నగేష్ సభ్యులు తిరుపతి రవి సుధీర్ రాజేందర్ ప్రశాంత్ కిట్టు కిరణ్ రవి సంతోష్ రాజేశం చందు సతీష్ కుమార్ గ్రామ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదాల పరిష్కారానికి కృషి

(మొదటిపేజీ తరువాయి...)

అనుమతుల కంటే క్షేత్ర స్థాయిలో అదనంగా అక్రమంగా నడుస్తున్నాయని, వీటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని, క్వారీల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం నష్టపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో లీజు సమయం ముగిసిన ప్రభుత్వ భూములలో మైనింగ్ క్వారీలు మూసివేసి పనికి వచ్చే భూముల వివరాలతో కలెక్టర్ కు నివేదిక అందించాలని, అక్కడ పేదలకు ఇండ్ల నిర్మాణం లేదా సదరు భూములను ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు. నూతన రెవెన్యూ చట్టానికి సంబంధించి నిబంధనలను సిద్ధం చేస్తున్నామని, క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ఉపయోగంగా ఉండే విధంగా రూల్స్ ఏర్పాటు గురించి అధికారులు తమ సలహాలను అందజేయాలని మంత్రి తెలిపారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.... జిల్లాలో దాదాపు లక్షన్నర ఎకరాల అటవీ భూమి ఉందని, వీటిలో కొన్ని సర్వేల్లో సమస్యలు ఉన్నాయని తెలుపుతూ ప్రాంతాలవారీగా, సర్వే వారీగా ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఆర్డీవో లు, నరసింహారావు, రాజేందర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో గొడవకు దిగిన ఎమ్మెల్యేలు

(మొదటిపేజీ తరువాయి...) మాట్లాడాలని కౌశిక్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. సంజయ్ మైక్‌లో మాట్లాడుతుండగా అడ్డుకున్నారు.

**పోలీసులు కలుగజేసుకునే వరకు**

ఈ క్రమంలోనే ఇరువురు నాయకుల మధ్య మాటా మాటా పెరిగి ఒకరినొకరు తోసుకున్నారు. అక్కడే ఉన్న నాయకులు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా, కౌశిక్ రెడ్డి వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు ఆయనను బలవంతంగా సమావేశం నుంచి బయటకు లాక్కెళ్లారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఎదుటే ఈ గొడవ జరిగింది. అనంతరం కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీకి వెళ్లిన సంజయ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



టీ మీడియా, జనవరి 12, వనపర్తి బ్యూరో :
స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మై భారత్. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయ్యింది.స్వామి వివేకానంద యువతకు మార్గదర్శకుడు అని వారి బాటలో యువత ముందుకు సాగాలని దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పీఈటీ మురళీ కృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ మురళీ. గోవింద్ గుప్తా, బాలకృష్ణ, కేదార్ నాథ్, సాయి, శివ, దేవి, శ్రీమాన్, విజయ్, శివ, నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు రమేష్, మంజునాథ్, ప్రేమ్ కుమార్, ఆంజనేయులు, ఆనంద్, ఆర్వింద్ టెక్నీషియన్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలి

- గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్

టీ మీడియా, జనవరి 12, వనపర్తి బ్యూరో :



వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వనపర్తి మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో గంధం గట్టయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ శాస్త్రీయ పద్ధతిలో అమలు చేయాలని వర్గీకరణ సాధనకై వనపర్తి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఏకమై ఎస్సీ రిజర్వేషన్లను సాధించే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ పిలుపులో భాగమై ఫిబ్రవరి 7న గ్రామాలలో ఉన్న మాదిగలు ఇండ్లకు తాళం పెట్టి కుటుంబ సభ్యులతో పాటుగా వెయ్యి గొంతులు లక్ష డప్పులు సభకు పెద్ద ఎత్తున బయలు దేరెందుకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో కర్ణకార్ ,ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మంద రాములు, ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ గజ్జల గోవర్ధన్ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద పరశురాం, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము బాలయ్య, ఎమ్మార్పీఎస్ చిమనగుంటపల్లి గ్రామ గౌరవధ్యక్షులు కృష్ణ,రాజు తదితరులు పాల్గొన్నారు.